క్లుప్తంగా

నిందితులకు రిమాండ్

చాట్రాయి : వృద్ధురాలిపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ స్వామి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని టి గుడిపాడు గ్రామానికి చెందిన లూర్దమ్మపై ఈ నెల 7న అదే గ్రామానికి చెందిన శ్రీకాకులం శిఖాకొల్లు జోజి, శ్యామల కలసి వృద్ధురాలిపై దాడి చేశారని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరచగా కోర్టు నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముసునూరు : ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను పట్టుకుని ముసునూరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ ఎం.కుటుంబరావు తెలిపారు. బలివేలోని తమ్మిలేరు ఇసుక ర్యాంపు నుంచి గురువారం అనుమతి లేకుండా ట్రాక్టర్లలో ఇసుక లోడ్ చేసి, తరలిస్తున్న బలివేకు చెందిన వీర్ల రాటాలు, చిల్లిముంత రామలింగంను ట్రాక్టర్లతో సహా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

మూడు వార్డులకు ఎనిమిది నామినేషన్లు

ముసునూరు : మూడు గ్రామాల్లోని మూడు వార్డులకు నిర్వహిస్తున్న ఉప ఎన్నికకుగాను ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం నామినేషన్ల గడువు ముగిసే సమయానికి దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. 11వ వార్డుకు కొడవలి వనిత, బుల్లా నిర్మల, కలపాల నలోమి నామినేషన్ పత్రాలు అందజేశారు. కాట్రేనిపాడులో 10వ వార్డుకు పర్వతనేని గోపాలకృష్ణ గోఖలే, పేరిచర్ల రంగారావు, వీరమాచనేని ప్రేమవాణి, కాజ రాజ్యలక్ష్మి నామినేషన్లు వేశారు. వేల్పుచర్లలో 10వ వార్డుకు దుక్కిపాటి మహేశ్వరరావు నామినేషన్ వేశారు. ఇతరులు ఎవ్వరూ నామినేషన్ వేయక పోవడంతో ఎన్నిక ఏకగ్రీవం కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

విద్యార్థులకు పోటీలు

తిరువూరు: భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ నెల 14న విద్యార్థులకు వ్యాసరచన, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు సుందరయ్య విజ్ఞాన కేంద్ర ఇన్‌చార్జి పాపారావు తెలిపారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటలకు సుందరయ్య భవనంలో వ్యాసరచన పోటీలు, సాయంత్రం 5 గంటలకు ఎస్ఆర్ టవర్స్ సెంటర్లో నృత్య పోటీలు జరుగుతాయని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులు జూనియర్స్‌గా, 8, 9, 10 తరగతుల విద్యార్థులను సీనియర్స్‌గా పరిగణించనున్నట్లు తెలిపారు.

ఓటుహక్కు కల్పించాలి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముతవల్లీల ఎన్నికల్లో 7 శాతం టాక్స్ చెల్లించిన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా చేర్చాలని అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర కో కన్వీనర్ మహ్మద్ ఆల్తాఫ్‌రజా అన్నారు. వక్ఫ్‌బోర్డులోని ఓటర్ల లిస్ట్‌లో 80 మందిని తొలగించడంపై కొండపల్లి షాబూఖారీ మసీదులో గురువారం జరిగిన సమావేశంలో ఆయన ఖండించారు. 2018 వక్ఫ్‌బోర్డు ఎన్నికల్లో 280 ముతవల్లీల ఓటర్లు ఉంటే ప్రస్తుతం 217కు తగ్గడంపై అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రతి దర్గా, మసీదు, పీర్ల పంజాల్లోని ముతవల్లీల్లో అవగాహన కలిగించి 7 శాతం ట్యాక్స్ కట్టించి ఓటర్ల శాతం పెంచాలన్నారు. ముస్లిం మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రేషన్ దుకాణంపై విజిలెన్స్ దాడి



తునికిపాడు(గంపలగూడెం): గంపలగూడెం మండలం తునికిపాడులో డీలర్ కొమ్మినేని శ్రీలక్ష్మీ రేషన్‌దుకాణంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం సాయంత్రం దాడి చేశారు. విజిలెన్స్ సీఐ జి.వసంతబాబు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుకాణంలో స్టాకుకు, రికార్డులకు వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించామన్నారు. 22 క్వింటాల బియ్యం, 16 కేజీల కందిపప్పు, 14 లీటర్ల పామాయిల్ తక్కువగా ఉన్నాయని తెలిపారు. 27 కేజీల పంచదార ఎక్కువగా ఉన్నట్లు తనిఖీలో నిర్ధారించామన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

సౌండ్ సిస్టం వితరణ

తిరువూరు: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టమ్ వితరణ ఇచ్చారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 1992–93 విద్యా సంవత్సరంలో 10వ తరగత చదివిన బాలికలు ఈ వితరణను ప్రధానోపాధ్యాయుడు పీఎస్ఎన్ రాజుకు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు మల్లెల విజయలక్ష్మి, సున్నం రజని, పసుపులేటి పద్మప్రియ, గోగినేని అలివేలుమంగ, తోసా గౌరవాధ్యక్షుడు కలకొండ రవికుమార్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి(నూజివీడు) : మండలంలోని ఎం సూరవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు గరికపాటి చారిటబుల్ ట్రస్టు చైర్మన్, సర్పంచ్ గరికపాటి వీర వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు రూ.30 వేల విలువ కలిగిన సౌండ్ బాక్సును బహూకరించారు. వీటిని హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తుల సమక్షంలో ఎంఈవో–2 కొవ్వలి ఆనంద్‌కుమార్‌కు అందజేశారు. ఉపాధ్యాయులు, ట్రస్టు నిర్వాహకులు గరికపాటి శివశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనతో చిన్నారులకు ఆరోగ్యం

చంద్రాల(మైలవరం): చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు శ్రద్ధ తీసుకోవాలని వైఎస్సార్ సీపీ రైతు విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధరరావు తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణపై గురువారం అవగాహన కల్పించారు. సర్పంచ్ జె. జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గంగాధరరావు మాట్లాడారు. విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. మైలవరం ఎంపీయూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పి. ధనలక్ష్మి, వైస్ చైర్మన్ పి.సరస్వతి, ఆశా, విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. రంగారావు, ఏఎస్ఎం రాజకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వి. ఫణికుమార్, పీడీ మన్నే స్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): రెండేళ్ల నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలని వైస్ ఎంపీపీ బాణావత్ నాగ బాలమ్మ అన్నారు. మండలంలోని కిలేశపురం ఎంపీపీ పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు గురువారం పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. కాచవరం ఎంపీపీ పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ నూర్జహాన్ మాత్రలు వేశారు. కడుపులో నులిపురుగులు ఉంటే రక్త హీనత కలుగుతుందన్నారు. హెచ్ఎం నాగమల్లేశ్వరి ఇర్ఫాన్‌పాషా, కృష్ణా, బి.బాలాజీ. పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ఆల్బెండజోల్ తప్పనిసరి

రెడ్డిగూడెం: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విజయబాబు కాలనీలో ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు తగు జాగ్రత్తలతో అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. అనుగ్రహప్రసాద్ తెలిపారు. రెడ్డిగూడెం హైస్కూల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ, ఎలిమెంటరీ, అప్పర్ ప్రైమరీ, కళాశాలలు, గురుకుల హాస్టల్స్‌లో ఉన్న మొత్తం 7765 మందికి 1 నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఆరోగ్య వైద్యాధికారి సందేష్, హెల్త్‌స్టాఫ్, ఉపాధ్యాయులు పి.నాగమణి, ఆశ వర్కర్లు శంకుతల పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న గంగాధరరావు, హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు

నులి పురుగుల నిర్మూలనతో వ్యాధులు దూరం

జి.కొండూరు: పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న నులి పురుగుల నిర్మూలనా మాత్రలను తప్పక వేయించాలని అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఉషారాణి అన్నారు. మండల పరిధి చెవుటూరు గ్రామాన్ని గురువారం సందర్శించిన ఆమె, గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ జరుగుతున్న విధానంపై ఆరా తీశారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ పిన్నిబోయిన శ్రీదేవితో కలిసి చిన్నారులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ శ్రీకల్యాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్బెండిజోల్ మాత్రలు పంపిణీ

గంపలగూడెం: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గంపలగూడెం, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గురువారం 11, 840 మంది పిల్లల చేత ఆల్బెండజోలు మాత్రలు మింగించినట్లు వైద్యులు వి. శృతి, సురేష్, మనోజ్ తెలిపారు. గంపలగూడెం ఆరోగ్య కేంద్రం పరిధిలోని 94 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 7,963 మంది పిల్లలకు గాను హాజరైన 7,154 మందికి, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 84 ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 4,993 మంది ఉండగా హాజరైన 4,686 మందికి ఆల్బెండిజోల్ మాత్రలు భోజనం తర్వాత పంపిణీ చేశారు. ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసరావు, రాధాకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏ.కొండూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవంలో భాగంగా నులిపురుగు నివారణకు విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి స్వాతి తెలిపారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఈ మాత్రలను ఆయా పాఠశాలల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు. మండలంలో 99 శాతం నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశామని తెలిపారు. వైద్యాధికారి పవన్‌తేజ, సూపర్వైజర్ బాలమురళీకృష్ణ, ఆరోగ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



కిలేశపురంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ నాగబాలమ్మ తదితరులు

నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

తిరువూరు: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మందులను గురువారం పంపిణీ చేశారు. నడిం తిరువూరు అభ్యుదయ పాఠశాలలో ఇన్‌చార్జి ఎంపీడీవో నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈవోలు శ్యాంసుందరరావు, రామకృష్ణ, చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరువూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరువూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. అక్కపాలెం, కోకిలంపాడు, మల్లేల, ముష్టికుంట్ల, వావిలాల, రాజుగూడెం, చౌటపల్లి, గానుగపాడు, రోలుపడి గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య కార్యకర్తలు నులి పురుగు నివారణ మందు పంపిణీ చేశారు. చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కల్యాణ్‌చక్రవర్తి, రాజుగూడెం పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలి

చాట్రాయి : విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బూరుగుగూడెం యూపీ స్కూల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం పంపిణీ చేస్తుందని ఆయన చెప్పారు. చాట్రాయిలో సర్పంచ్ దామెర ఉషా, పీహెచ్‌సీ వైద్యాధికారిణి విజయలక్ష్మి, హైస్కూల్లో తహసీల్దార్ విశ్వనాధరావు, ఎంఈవో బ్రహ్మాచారి, చనుబండలో సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి ఆయా గ్రామాల సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

విస్సన్నపేట: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలు, కళాశాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ గురువారం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంపీడీఓ ఎస్. వెంకటరమణ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు అనుగ్రహప్రసాద్



మాత్రలు వేస్తున్న సర్పంచ్ శ్రీదేవి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ శ్రీకల్యాణి



తిరువూరులో నులిపురుగు నివారణ మందులు వేస్తున్న దృశ్యం



హైస్కూల్లో నులి పురుగుల నివారణ మాత్రను విద్యార్థికి మింగిస్తున్న ఎంపీడీఓ వెంకటరమణ

ఎంఈఓ –1 రాజశేఖర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం): తుమ్మలపాలెం గ్రామంలో నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఎంపీపీ పాలడుగు జోత్స్న, సర్పంచ్ బొమ్ము వెంకటరమణ విద్యార్థులకు అల్బెండజోల్ ట్యాబ్లెట్లు గురువారం పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆల్బెండజోల్ (400) ట్యాబ్‌లెట్లు పంపిణీ చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



నూజివీడు : ఆగిరిపల్లి మండలంలో పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. అడవినెక్కలం సర్పంచ్ పదవికి, ఎస్ఏపేట, ఈదులగూడెం, కృష్ణవరంలలో వార్డు సభ్యుడి పదవికి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని బుధ, గురువారాల్లో నిర్వహించారు. అడవినెక్కలం సర్పంచ్ పదవికి ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎస్ఏపేట నాలుగో వార్డుకి, ఈదులగూడెం ఏడో వార్డుకి, కృష్ణవరం పంచాయతీలో ఏడో వార్డు సభ్యుడి పదవికి ఒకొక్క నామినేషన్ దాఖలైంది. ఈదులగూడెం ఏడో వార్డు సభ్యుని పదవికి వైఎస్సార్‌సీపీ మద్దతుతో కందుల మంగమ్మ నామినేషన్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఈలప్రోలు వెంకట సుబ్బయ్య, నండూరి భాస్కరప్రసాద్ పాల్గొన్నారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నట్లు ఎంపీడీవో శంకరరావు తెలిపారు.

నాగావళికి పలువురు నివాళి



పుట్రేల (విస్సన్నపేట): ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి సతీమణి నాగావళి ఇటీవల మృతి చెందగా గురువారం పుట్రేలలో పెద్దకర్మ నిర్వహించారు. నాగావళి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి నివాళులర్పించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ కారుమంచి స్వాతి, ఎంపీటీసీ నల్లగుండ్ల అంజిరెడ్డి లిడ్ క్యాప్ డైరెక్టర్ కోనేరు సత్యప్రియ తదితరులు నాగావళి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవం

జి.కొండూరు: మండల పరిధిలోని చెవుటూరు, గడ్డమణుగు, కందులపాడు, కట్టుబడిపాలెం, కోడూరు, పినపాక, వెలగలేరు గ్రామాల్లో ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. నా మట్టి–నా దేశం నినాదంతో శిలాఫలకం ఆవిష్కరించారు. వీరులకు వందనం, పంచప్రాణ ప్రతిజ్ఞ, వసుధకు వందనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గంపలగూడెం: నాభూమి–నాదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కనుమూరు, అనుముల్లంక, అమ్మిరెడ్డిగూడెం, ఆర్లపాడు, గాదెవారిగూడెం గ్రామాల్లో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న అమరవీరుల శిలాఫలకాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, సర్పంచ్ మంద మారేశ్వరి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నరసారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు చెరుకు భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వజ్రాల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ అట్లూరి వెంకటకృష్ణారెడ్డి, ఉపాధి హామీ పథకం, గ్రామ సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, వలంటీర్లు పాల్గొన్నారు.

దేశ సమగ్రతను కాపాడదాం

చాట్రాయి : దేశ సమగ్రతను కాపాడదామని ఎంపీడీవో దుర్గా ప్రసాదు తెలిపారు. గురువారం మండలంలోని నరసింహారావుపాలెంలో నిర్వహించిన నా దేశం – నా భూమి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో నా దేశం, నాభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు.

నరసాపురం(విస్సన్నపేట): ఆజాదీకా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల శిలాపలకం ఆవిష్కరించటతో పాటు నా భూమి – నాదేశం కార్యక్రమం మండలంలోని నరసాపురం సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవటంతో పాటు నేలతల్లికి నమస్కారం, జాతీయ జెండా ఆవి



చెవుటూరు అమృత్ సరోవర్ చెరువు వద్ద మొక్కను నాటుతున్న విద్యార్థులు

ష్కరణ, మొక్కలు నాటే కార్యక్రమం, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ,ఏపీఓ అనురాధ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల సేవలు అజరామరం

ముసునూరు : స్వాతంత్ర్య సమరయోధుల సేవలు అజరామరమని, తరతరాల వరకు నిలిచి ఉంటాయని వైస్ ఎంపీపీ రాజానాయన, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్ అన్నారు. నా భూమి – నాదేశం, నేల తల్లికి నమస్కారం – వీరులకు వందనం వేడుకలు ఎంపీడీఓ జి.రాణి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రారంభించారు. లోపూడి, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లో అందరూ ప్రమిదలను చేతబూని పంచప్రాణ్ ప్రతిజ్ఞలు చేశారు. నేల తల్లికి భక్తితో నమస్కరించి, ఆజాదీ వీరులకు వందనాలు చెల్లించారు. సర్పంచులు కృష్ణ, లక్ష్మి, ఎంపీటీసీ పుచ్చకాయల వెంకటేశ్వరరావు, ఏపీఎం కుంటం బాబు, ఏపీఓ రోజ్‌లీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

తుమ్మలపాలెం(ఇబ్రహీంపట్నం): అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని తుమ్మలపాలెం సర్పంచ్ బొమ్ము వెంకటరమణ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నాభూమి నాదేశం కార్యక్రమం గురువారం నిర్వహించారు. సైనికుల త్యాగాలకు గుర్తుగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. కలశాలల్లో మట్టి సేకరించి అధికారులకు అందజేసి మొక్కలు నాటారు. సచివాలయ ఉద్యోగులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. చిలుకూరులో సర్పం



కనుమూరులో మొక్కలు నాటుతున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు



లోపూడిలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు

చ్ గొంది సురేష్ ఆధ్వర్యంలో నాభూమి నాదేశం కార్యక్రమం జరిగింది. అమరవీరుల త్యాగాలకు గుర్తుగా శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యదర్శి అనీల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తిరువూరురూరల్: మండలంలో గురువారం ఆజాదీ కా అమృత మహోత్సవ ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. మునుకుళ్ళలో ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటకృష్ణ, సర్పంచ్ సిరికొండ కుమారి, స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి గ్రామంలో మొక్కలు నాటారు. పెద్దవరంలో గ్రామ సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు రాధాకృష్ణ, అక్కపాలెంలో వైస్ ఎంపీపీ పదిలం వెంకటనరసమ్మ, వావిలాలలో ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, సర్పంచ్ రాధ, మాజీ సర్పంచి రాజవరపు కృష్ణయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కంటిపూడి గోపాలం, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆజాదీ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న ఏపీఎన్జీవోల 21వ రాష్ట్ర మహాసభల పోస్టర్ రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గురువారం ఆవిష్కరించారు. మహాసభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే అవకాశం ఉన్నందున సభలు విజయవంతం అయ్యేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులకు మంత్రి జోగి రమేష్ సూచించారు. ఏపీఎన్జీవో మైలవరం తాలూకా యూనిట్ కార్యదర్శి సయ్యద్ వజీరుద్దీన్ ఖాదిర్, వైద్యఆరోగ్య ఉద్యోగుల సొసైటీ కార్యదర్శి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జోగి రమేష్, యూనియన్ నేతలు

కెవిఎస్ నారాయణ, కాంట్రాక్ట్ ఉద్యోగుల ప్రతినిధి జీవన్‌రాజు పాల్గొన్నారు.

తెలుగు జాతి గర్వించేలా 'శంకరంబాడి' గీతం

పెనుగొలను(గంపలగూడెం): గ్రామంలోని ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాల (బీసీ)లో గురువారం షిరిడీ సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర గీత రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుందరాచారి ఆంధ్ర రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి మల్లెపూదండ, బలిదానం, సుందర రామాయణం, సుందర భారతం, జపమాల మొదలైన గొప్ప రచనలు చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలగందుల శ్రీనివాసరావు తెలిపారు. సాయిబాబా సేవా కమిటీచే పాఠశాలలో 3, 4, 5 చదువుతున్న విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు పంపిణీ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు తోట నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరంబాడి సుందరాచారికి నివాళి

తిరువూరు: మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి జయంతి కార్యక్రమాన్ని స్థానిక పాతతిరువూరు బీసీ బాలుర వసతి గృహంలో గురువారం నిర్వహించారు. తెలుగుజాతి గర్వించే రీతిలో శంకరంబాడి ఈ గీతాన్ని రచించారని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రాంప్రదీప్ తెలిపారు. వసతిగృహ సంక్షేమాధికారి హనుమానాయక్, తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమామ



గంపలగూడెం మండలం పెనుగొలనులో శంకరంబాడి సుందరాచారికి నివాళి



తిరువూరులో శంకరంబాడి జయంతి

హేశ్వరరావు, విద్యార్థులు శంకరంబాడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సృజనాత్మకతను పెంపొందించేలా ప్రాజెక్టులు

డీవైఈవో సేవియా నాయక్

నూజివీడు: విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించేలా నూతన ప్రాజెక్టులు తయారు చేయించాలని డీవైఈవో సేవియా నాయక్ పేర్కొన్నారు. డివిజన్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్స్ బోధించే ఉపాధ్యాయులకు నూజివీడులోని డీవైఈవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులు తయారు చేయించడం వల్ల విద్యార్థుల్లో పరిశీలన శక్తి, వినూత్న ఆలోచనలు మరింత పెంపొందింప బడతాయన్నారు. జిల్లా సైన్స్ అధికారి సీహెచ్ఆర్ఎం చౌదరి ప్రాజెక్టు తయారీ దశల గురించి వివరించారు. ఈ నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రిసోర్స్



సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డీవైఈవో సేవియానాయక్

పర్సన్ జి.సుధారాణి ఇన్‌ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు చెందిన ప్రాజెక్టుల తయారీలో మెలకువలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మరో ఆర్పీ జి.గంగాధర్ ఆన్‌లైన్ నామినేషన్ ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు.

120 మందికి కంటి పరీక్షలు



నూజివీడు : ప్రతి ఒక్కరికి కంటి చూపు మెరుగుపడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు లెప్రా సొసైటీ ప్రాజెక్ట్ అసోసియేట్ అబ్దుల్ వహీద్ బాషా తెలిపారు. మండలంలోని యనమదల సచివాలయ ఆవరణలో గురువారం డాక్టర్ సిరిపురపు కేశవరావు సంస్మరణార్థం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 120 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందించామని త్వరలోనే కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గం పరిధిలో 6 క్యాంపులను నిర్వహించి, ఇప్పటివరకు 1200 మందికి పైగా ఉచిత మందులు, కళ్లజోళ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. అవసరమైన వారికి గిఫర్డ్ మెమోరియల్ (అమెరికన్) ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత శస్త్ర చికిత్సలు చేశామన్నారు. ఐ టెక్నీషియన్ నవమణి రాజు, జీఎంహెచ్ హాస్పిటల్ ఐ టెక్నీషియన్ దేవదత్తం, వీఆర్వో రాజకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.